విత్రి జీవితము గడుపలేక గ్లానులోని విషము ద్రావి యంతము నొందించుకొంటిని ".

కమల.

మేజిస్ట్రేటు, ఎన్నెన్నిరో ఖూనీకేసులను విచారించి ఎంతమంది మీదో శిక్షలను ప్రయోగించియుండియు చేతులు వడకుతూ, ఉత్తరం క్రింద పడేసేడు, చెమ్మగిల్లిన నయనాలని రుమాలుతో తుడుచుకుంటూ. — సింహం.

---

# వ్యామోహపగ.

(కేశవరావు పంతులుగారు-నాల్గవ పెండ్లిభార్య హేమలత)

కేశ—ఏమే ఏంచేస్తున్నావు వంటఅయ్యిందా?

హేమ—ఆ, అయింది తెల్లవారడం తడవు భోజనము కావాలి, యింట్లో చాకిరీ చేసుకోవాలో యేమిటో అనే ఆలోచనలేదుకదా.

కేశ—యీవేళ పెందరాళే కోర్టుకు వెళ్ళాలేమరి, త్వరగా వంటచెయ్యి.

హేమ—యిక్కడకు ఆరు సంవత్సరములనుంచి ప్రతిరోజున్ను కోర్టుకు వెళ్ళవలెనని చెప్పడమేగాని యెప్పుడయినా వెళ్ళడము వుందికనుకనా? ఆవెధవ నల్లమందు వేసుకొని పెందరాళె భోజనము చేసి కోర్టుకు వెళ్ళవలెనని చెపుతూ మంచంమీద పడుంటే సాయంత్రమునకు లేవడమేకాదూ మీవుద్యోగం.

కేశ—(తనలో) నాఅవస్థఅంతా మరిపోయిందికదా. యేచీవాట్లు తింటూనో దీనిచేత మంచిమాటలుచేతి పని చేయించుకోవడము మంచిది. కాదంటినా యేమిప్రమాదముతటస్థించునో (ప్రకాశముగా) పోసీకొంచము అటుకులు బెల్లంఅయినా పెట్టవేమరి, నల్లమందు పట్టుంచేలంమకు.

యేదో కాస్తభూతి పారేస్తినా ఆనల్లమందు పట్టిచ్చి కొంచెము సేపయినా పడుంటారు అనుకుని కొంచెము అట్కులు బెల్లం పెట్టింది హేమలత. అట్కులు బెల్లం తిని పడున్నారు పంతులుగారు.

యీమధ్య నాల్గయిదు రోజులనుంచి మన వెంకట్రావుగారు రావడంలేదు కారణం యేమిటో తెలియదు నేను తెమ్మన్న కళావరు రింగు యెక్కడనయ్యినా దొరికినదోలేదో లేకనామీదను యీపంతులుగారికి తెలిసిన వెనుకటి అనుమానమును గురించియో తెలియదు వెంకట్రావుగారు రావడంలేదు యీపంతులుగారు గుమ్మముదిగడమూ లేదు అయినా యీవేళ నామెడమనస్సు అనురుతున్నది యీవేళయిన్నను రావచ్చును, యింటిలో వీధితలుపు తట్టినట్టయ్యింది.

హేమ—ఎవరువారు తలుపు?

వెంకట్రావుగారు—నేనండి వెంకట్రావును

(హేమలత తలుపుతీయును)

హేమ—యేమండోయి వెంకట్రావుగారు యీమధ్యను దర్శనంలేదు మామీద సీతకన్ను వేసినారాయేమిటి?

వెంకట్రా—దర్శనమునకేమిగాని మనతాతగారు ఏరి.

హేమ—పడున్నారండీ, లోపల

వెంక—వెనుకటి మనగొడ్వ యేమయినా తాతగారికి తెలిసినదాయేమిటి?

హేమ—యేమో తెలియదండి యీమధ్య నుతాతగారు కూడా గుమ్మముదిగి యెక్కడకీ వెళ్ళడములేదు. నాకూ సందేహముగానేయున్నది అయితేగాని నేను తెమ్మన్న కళావరురింగు సంగతి యేమయిందేమిటీ ?

వెంక—కళావరు రింగుఅనగా యెంతపని. మనకు అది తెచ్చి యిదివరకే సిద్ధముచేసి యుంచినాను యీతాతగారు యెక్కడకీ వెళ్ళకపోవడముచేతనే నేనూ రావడములేదు.

హేమ—యేదండి వుంగరము వొకసారి చూస్తాను.

వెంక—యిదిగో చూచిపెట్టుకో అయినా.

హేమ—బాగానే వుందండి యెంతాయేమిటిదీని ఖరీదు ?

వెంక—యెంతయితే నీకెందుకు.

(హేమవతి వుంగరమును ధరించును)

వుంగరమును ధరించిన హేమలతను మనసార గాఢాలింగనముచేసికుని తనయొక్క మోహపాశ బంధమును వెంకటావ్రుగారు మన్మధుని బారినుండి హేమలతచేత తప్పించుకొనెను

యింతలో తాతగారులేచినట్టు అలికిడిఅయ్యినది. వెంకట్రావుగారు వెళ్ళిపోయినారు.

కొంతకాలమునకు హేమలత తనయొక్క పుట్టినింటికివెళ్ళెను. మరికొన్నాళ్ళకు వెంకట్రావుగారుకూడా అయూరిచేరి హేమలత పుట్టినింటివద్దనే మార్గశ్వే నాబసచేసి ఆపూట భోజనమునకు ఆగిరి.

కాని హేమలత ఆయనను పలుకరించలేదు. అందుచే వెంకటావ్రుగారు మరింత మోహావేశులై చింతించు కుంటూ యిల్లు చేరుకున్నారు. వెంకటావ్రుగారి మనస్సు నంతను హేమలతయొక్క మోహపూరిత బంధములాగివే యుచున్నది. పాపము యేమిచేస్తాడు ? యేమిచేయుటకు తోచడములేదు. యెప్పటి కయినను హేమలత దొరకునాయని ప్రయిచేస్తుయున్నారు.

హేమలతకూడా పుట్టినింటినుంచి అత్తవారింటికి వచ్చినది తిర్గి మామూలుప్రకారం వెంకటావ్రుగారు పంతులుగారి యింటికి వస్తూయుండేవారు పంతులుగారికి తెలియకుండా వెంకటావ్రుగారున్నూ తనకు తెలిసినట్టు వెంకటావ్రుగారికి తెలియకుండా పంతులుగారున్నూ కాలము గడుపుచున్నారు.

యిట్లుండగా కొంతకాలమునకు మన వెంకటావ్రుగారికి మెడ్రాసు ప్రయాణము తగిలింది యీసంగతి హేమలత తెలుసుకొని వెంటనే తాతగారిని ప్రయాణముచేసి కాశీకిబయలుదేరెను. తాతగారున్నూ హేమలతయుకలసి మధ్యాహ్నము గం 1–30 నిమిషములకు తెనాలి చేరుకున్నారు ఆనాటి పాయంత్రముకే వెంకట్రావుగారు బెజవాడ చేరుకున్నారు. బెజవాడలో యుండగా వెంకట్రావుగారికి ఒక టెలిగ్రాం తెనాలినుంచి వచ్చినది టెలిగ్రాం చదువుకొని వెంకటావ్రుగారు మెడ్రాసుప్రయాణము మానివేశి బెజవాడలోనే ఆగిపోయినారు.

యింతలో తెనాలినుంచి వచ్చిన ట్రియినులో నుంచి హేమలత పంతులుగారు దిగినారు. దంపతు లిరువురు వెంకట్రావుగారిని చూచినారు కాని మనతాతగారికి ప్రాణాలులేవు. వెంకటావ్రుగారిని చేరకొని హేమలత Shake hand యిచ్చి తాతగారికి స్వస్తిచెప్పింది.

హేమ—ఏమండి, వెంకటావ్రుగారు నేను తెనాలినుంచి యిచ్చినటువంటి టెలిగ్రాంచేరినదా.

వెంక— ఆ, చేర్నది అందుచేతనే యిప్పటి వరకు నాకోసం ఏదురూ చూస్తూవున్నాను.

282

తాతగారు యీనాటకమంతా వెలవలబోయి చూస్తూవున్నారు.

హేమ—ఏమండీ వెంకట్రావుగారు యెందుకీ ఆలస్యం ఎటునుండి ఎటువచ్చునో కన్యామెడ్రాసుకు టిక్కెట్టు తీయండి పోదాం.

వెంకట్రావుగారు మెడ్రాసుకు టికెట్టు తీసుకొని వెంకట్రావుగారు హేమలత మెడ్రాసు ట్రెయిను ఎక్కినారు.

తాతగారు తిర్గి Native place చేరుకొనుటకు రాజమండ్రికి టికెట్టు తీసుకున్నారు.

యీసంగతి హేమలత పుట్టినింటివారికి తెలిసివెదకి వెదకి వెంకట్రావుగారిని తప్పిపోయిన హేమలతను పట్టుకొని యింటికి తీసుకొనివచ్చిరి హేమలతకు వెంకట్రావుగారు దారిలో తప్పిపోవుటచేతను తనబంధువులు తిర్గి యింటికి తీసుకొని వచ్చినందుకున్నూ చాలా విచారముతో కాలము వెలిబుచ్చుచుండెను. యీసంగతి క్రమముగా బొంబాయిలోవున్న వెంకట్రావుగారికి తెలిసి హేమలత పరిస్థితికి చాలా విచారించి భోజనాది కాలయాపనకై కాఫీహోటలువుద్యోగములో ప్రవేశించేడు.

హేమలత వెంకట్రావుగార్ల యొక్క వ్యామోహపగ చదువరలకే విశదము.

— జి. సూర్యనారాయణమూర్తి.

---

# " ఊహాతరంగాలు. "

నానారావుపంతులుగారు కుర్చీలో కూలబడ్డారు ఆయన మొహం జేవురించి కందపిలకలాగుంది. ఆయన రెండోసిగరెట్టు ముట్టించి రెండు దమ్ములు కొట్టేసరికి మరి తలతిరిగింది. ఆయన ఆవిడ తాయారు వెనుకనున్న గుమ్మంలో సిద్ధైయ్యింది. కనులనుండి జాలువారే బాష్పబిందువులను చూచి కృంగిపోతోంది.

నానా:—' నాగరికత్వము వాచాప్రలభ్యము చూపజనడు పతిముందట ' అనే బుద్ధైన లేక చస్తావేం పీనుగు ? ఎప్పుడైనా కోపాన్ని నాలుగు రంకెలువేస్తే ఆకాస్సేపూ ఊరుకోమగడాఅన్నా నిందేంకర్మం ? ఛీ ఛీ పెద్దప్రతిమాటలు వ్యాఖ్యానాలు ఊ !! నోరెట్టుకొనిపడతాది.

తాయా:— కుకురా కురాడా యేకాఆరాటం. ఏకచిరాకున్నూ ఇష్టంవచ్చినట్టు అనడంఅంటే ఊరుకుంటానా ఏం? చేసుకొన్న పెండ్లాముకు మాత్రం సగంస్వాతంత్ర్యము లేదూ! కాదంట చెయ్యాడించడం తెలుసు. ఆడిస్తారు ఆడించరుమరీమె త్తనోళ్లనిచూస్తే ఒత్త బుద్ధి.

నానా:— అంతుంటేనా ఆప్రవాహనికి. అదేవద్దని. చస్తాను. చస్తాను. చిరాచ్చిందంటే అనిబ్రతుకు అతుకే.

తాయా:— రానివ్వండి పోనీ

నానా:—Damid (అని లేచిపోబోతుంటే ఉత్తరీయమును పట్టుకుని)

తాయారు:—" ఏమండీ

నానారావు దానిని వీడకయే " శిఖండీ "

తాయా:—" పోనీలెండి "?

నానా:—పోనిఎంటీ నీమొహం. వదులు నేపోతాను.

తాయా:—నేనూ పోతాను మీతోటి "

నానా:—" సగర్వముగ " తాగుచేస్తుపో